# 3

# యూదానుండి పేరు చెప్పబడని ప్రవక్త

# అబద్ధమును నమ్ముట

*మూల వాక్యము: 1 రాజులు 13*

"నీవు ఏమి నమ్ముతున్నావో నిజంగా పట్టించుకోనవసరం లేదు. ముఖ్యమైన ఒకే విషయమేమంటే, అందులో నీవు నిష్కపటంగా ఉన్నావా లేదా అనేదే. సిద్ధాంతం లెక్కలోనికి రాదు; ఇంతకు కావలసిందంతా నీ హృదయమేయని" ఎప్పుడైనా నీకు ఎవడైనా చెప్పాడా? నీవు చెప్పబడేయుండవచ్చు. మనమందరం చెప్పబడ్డాం. కేవలం బైబిలే మనకు మార్గదర్శియైయున్నందున, ముఖ్యమైన ప్రశ్నను అడగాలి: భక్తికి ఈలాటి విధానం రైటైయుంటుందా? చూద్దాం.

యరోబామును మనం విడిచి వెళ్లక ముందు, తాను క్రొత్తగా నిర్మించుకున్న బలిపీఠం ఎదుట యరోబామును గద్దించిన పేరు తెలియని యూదా ప్రవక్తను గూర్చి వివరంగా తెలిసికొందాం. ఈ ప్రవక్త మనకు ప్రత్యేకమైన అభిలాషను కలిగిస్తున్నాడు ఎందుకంటే, సత్యము దోషముల మధ్యను, అవిధేయత విధేయతల మధ్యను లోకంలో మానని పోరు రగులుకొంటుంది.

"చిన్న, అమాయకపు అబద్ధాలు" అనే మాటలను నీవు వినియుంటావు. కాని ఏ అబద్ధమును చిన్నదిగాని లేదా నిష్పాపము లేనిదిగాని అయ్యుండదు. కొన్ని అబద్ధాలు చిన్నగా గాని లేక నిష్పాపము లేనివిగా గాని ఉండవని జ్ఞాపకం చేసికోవాలి. కొన్ని అబద్ధాలు చిన్నవిగాను, లేక నిష్పాపముగాను కన్పిస్తాయి, కాని అవి అలాటివి ఎన్నడూ కానేరవు. ఈ సత్యానికి రుజువుగా నిలిచిన బైబిల్లోని ఒక వ్యక్తి యూదా దేశపు ప్రవక్త. ఈ సత్యాన్ని చూడాలంటే, యరోబామును అతడు గద్దించిన మీదట ఉన్న అతని జీవిత గాధను స్పష్టంగా గమనించాలి.

చారిత్రాత్మక ఆక్షేపణయు, దాన్ని వెంబడించిన యరోబాముకు బహిరంగ అవమానమును జరిగిన పిమ్మట, మారుమనస్సు పొందడానికి దేవుడు యరోబాముకు ఒక అవకాశం యివ్వగోరాడు. అతని చెయ్యి మునుపటివలెనే బాగుపడింది. చివరి తీర్పు అతనికి యింకా కొంత కాలం పొడిగింపబడింది. ఉపశమనము అందులో కలిగిన మంచి యోచనలో, ఆ ప్రవక్త తన యింటికి వచ్చి విశ్రాంతి తీసికొని అన్నపానాలు పుచ్చుకొన ఆహ్వానింపబడ్డాడు. బహుమానం కూడ యిస్తానని అతడు మాట యిచ్చాడు. అది ఎంతటి ఆహ్వానమైయుంది? "నేను రాజును గద్దించాను, దానికి అతడు తన రాజ నగరుకు భోజనానికి తోడుకొనిపోయి కృతజ్ఞత తెలిపాడు" అని ఏ ప్రవక్త చెప్పగోరడు?

తన నిజమైన దళాధిపతికి ఎలాటి నమ్మకత్వాన్ని ఆ ప్రవక్త కనుపరచాడో తాను పలికిన మాటలే ప్రత్యక్ష రుజువు. "నీ యింటిలో సగము నీవు నాకిచ్చినను నీతో కూడ నేను లోపలికి రాను; ఈ స్థలమందు నేను అన్నపానములు పుచ్చుకొనను; 'అన్నపానములు పుచ్చుకొనవద్దనియు, నీవు వచ్చిన మార్గమున తిరిగి పోవద్దనియు' యెహోవా వాక్కుచేత నాకు సెలవాయెనని రాజుతో అనెను" (13:8, 9). కథలోని ఈ స్థలమందు ప్రవక్త యొక్క జీవితం అంతరించి యుండినట్టయితే, బైబిల్లోని మహా గొప్ప ప్రవక్తలలో ఒకనిగా అతని భావించియుండేవారమే. "అన్ని కాలాలకు యితడు మహా గొప్ప మనుష్యుల్లో ఒకడు. దేవుని గూర్చిన సత్యముపైననే అతడు తన హృదయాన్ని నిలిపాడు. అధిపతియేగాని లేక అధముడేగాని – దేవుని చిత్తంనుండి అతని మళ్లించనెవని తరము కాదు. దేవుని సత్యాన్ని మాత్రమే ప్రకటించడానికి సమర్పించుకున్న నిజమైన ప్రవక్త భయంగాని ప్రీతిగాని కనుపరచకుండ ప్రకటించినవాడని" అతని గూర్చి మనం చెప్పేవారమే. ఏదియెలాగున్నా, ఈ మనిషిని గూర్చిన మిగిలిన కథ మరియొక చిత్రాన్ని యిస్తుంది.

యూదానుండి వచ్చిన ప్రవక్త తన గాడిదనెక్కి తాను వచ్చినది కాక వేరొక మార్గాన వెళ్ల నిశ్చయించినవాడై ప్రయాణాన్ని సాగించాడు. బలిపీఠంనొద్ద యరోబామునకు ఏమి సంభవించిందో ఆ సంభవాన్ని గూర్చి బేతేలులో మారుమ్రోగుతూ ఉండవచ్చు. కొందరు యువకులు జరిగినదానిని యింటికి వెళ్లి ముసలి ప్రవక్తయైన తమ తండ్రికి తెలియజేశారు. తన కుమారులు అతనికి తెలిపిన దాన్నిబట్టి కలతచెందాడన్న దానికంటె ఎక్కువగా ఆ ముసలి ప్రవక్తను గూర్చి మనకు తెలియదు. "అతడు ఏ మార్గమున వెళ్లిపోయెనని?" అతడు వారినడిగాడు (13:12). ఆ కుమారులకు తెలుసు. యూదానుండి వచ్చిన ప్రవక్త ఏ మార్గాన వెళ్లాడో బలిపీఠంనొద్దనుండిన ప్రతి ఒక్కరికి తెలుసు. ఆ ప్రవక్త రాజునకు బదులు చెప్పిన తరువాత, రాజు సముఖమునుండి నడిచిపోయి, సత్యంపట్ల యుద్ధం జయించిన రాజువలె తన గాడిదను ఎక్కి చూస్తున్నవారి కన్నుల ముందుగా వెళ్లిపోయాడు. ఆ దృశ్యం చూచిన ప్రజలందరు అతడెంత దూరం వెళ్లుతున్నాడో అంత దూరం తమ కనుమేర చూస్తూ, అతని గాడిద వారి కన్నులకు కనబడకుండ దాటిపోవువరకు తేరి చూస్తునే ఉండియుంటారు. అతడు కనుమరుగైనప్పుడు, ఆ తీర్పు మాటలు వారి చెవులు గింగురుమనునట్లు నిలిచిపోగా – ఒకరివెంట ఒకరు నెమ్మదిగా ఆ స్థలంనుండి జారుకున్నారు. వారు నోటి మాటలు లేనివారై, ఆ విషయాన్ని ధ్యానించుకొంటూ తమ యిండ్లకు వెళ్లుతున్నారు. అవును, అతడు వెలుగు దూతవలె తన్ను పంపిన వానియొద్దకు తిరిగి వెళ్లుట తన కుమారులు చూచారు గనుక అతడు తీసికొన్న మార్గం వారెరుగుదురు.

పట్టణంలోనుండి ఆ యౌవన ప్రవక్త ఎలా దాటిపోయాడో తెలిసికొన్న తరువాత, ముసలి ప్రవక్త వెంటనే తన గాడిదనెక్కి ప్రయాణం సాగించాడు. తన ఎదుటనున్న ప్రయాణాన్ని కొనసాగించక ముందు, ఆ యౌవన ప్రవక్త ఒక చెట్టు క్రింద కూర్చుండి విశ్రమించాడు. ఆ ముసలి ప్రవక్త అలా ఎందుకు మాట్లాడాడో లేక ప్రవర్తించాడో మనకు తెలియదు.[1] యౌవనుడైన ప్రవక్త తాను చేసినది ఎందుకు చేశాడో ఎరుగం. ముసలి ప్రవక్త అతనితో యిలా అన్నాడు: "నా యింటికి వచ్చి భోజనము చేయుము"

(13:15). మొదట్లో యౌవన ప్రవక్త యరోబాముతో అన్నట్టే మొండిగా ఉండి అతని ఆహ్వానాన్ని నిరాకరించాడు. అతడు యిలా అన్నాడు,

> నేను నీతో కూడ మరలి రాజాలను, నీ యింట ప్రవేశింపను, మరియు నీతో కలిసి ఈ స్థలమందు అన్న పానములు పుచ్చుకొనను "నీవు అచ్చట అన్న పానములు పుచ్చుకొన వద్దనియు, నీవు వచ్చిన మార్గమున పోవుటకు తిరుగవద్దనియు యెహోవా వాక్కుచేత నాకు సెలవాయెనని చెప్పెను" (13:16, 17).

ముసలి ప్రవక్త, ఏదో యొక హేతువునుబట్టి అపవాదిచేత ప్రేరేపింపబడినవాడై అతనితో యిలా అన్నాడు:

> – నేనును నీవంటి ప్రవక్తనే; మరియు దేవదూత యొకడు – యెహోవాచేత సెలవుపొంది "అన్న పానములు పుచ్చుకొనుటకై అతని నీ యింటికి తోడుకొని రమ్మని" నాతో చెప్పెనని అతనితో అబద్ధమాడగా (13:18).

"అతడు అబద్ధమాడగా" అనేవి కీలకమైన మాటలు (13:18). ఈ మాటలను నెమ్మదిగాను, ఆలోచనా పూర్వకంగాను చదువు. యౌవన ప్రవక్త యొక్క నిజమైన ఆత్మ స్థితిని యిక్కడ చూస్తాం. అతడు నిజంగా దేవునికి లోబడడానికే తన్నుతాను అప్పగించుకున్నాడా? లేక దాని గూర్చి మృదువైన భాగం అతనిలో ఉందా? అతడు రాజును గద్దించాడు, ఒక అబద్ధంతో ముసలి ప్రవక్తచేత అతడు మోసగించబడతాడా? ఈ ప్రశ్నలకు జవాబు 19వ వచనంలో యివ్వబడింది: "అతడు తిరిగి అతనితో కూడ మరలిపోయి అతని యింట అన్న పానములు పుచ్చుకొనెను." ఆ కథ తేటబడుతున్నప్పుడు గమనించితే, "లేదు! లేదు! అబద్ధంచే త్రోవ తప్పకు యెహోవా వాక్యమునకు నమ్మకముగా ఉండుమని" మనం అరుస్తాం. ఆ ముసలి ప్రవక్త యింటికి వెళ్లడానికి అతడు ఆ చెట్టును విడిచిపోవడంతో మన హృదయాలు కృంగిపోతాయి – విశ్వాస్యతనుండి అవిశ్వాస్యతకు, గొప్ప ప్రవక్తనుండి ప్రవక్తగా ఉండెను అనే స్థితికి, సజీవుడైన ప్రవక్తనుండి చచ్చినవానియొద్దకు ప్రయాణం సాగింది.

ముసలి ప్రవక్త యింటికి వెళ్లి భోజనమునకు కూర్చుండగా, యౌవన ప్రవక్త యొక్క భవిష్యత్తును గూర్చి యిలా ప్రవచించునట్లు పరిశుద్ధాత్మ ముసలి ప్రవక్తను బలవంతం చేశాడు:

> అంతట అతడు యూదాదేశములోనుండి వచ్చిన దైవజనుని పిలిచి – యెహోవా ఈలాగున ఆజ్ఞ ఇచ్చుచున్నాడు, "నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించినదానిని గైకొనక ఆయన సెలవిచ్చిన నోటి మాట మీద తిరుగబడి నీవు వెనుకకు వచ్చి, నీవు అచ్చట అన్న పానములు పుచ్చుకొనవలదని ఆయన సెలవిచ్చిన స్థలమున భోజనము చేసియున్నావు గనుక, నీ కళేబరము నీ పితరుల సమాధిలోనికి రాకపోవునని యెలుగెత్తి చెప్పెను" (13:21, 22).

తరువాత ఆ దినమందు, యౌవనుడైన ప్రవక్త యింటికి తిరిగి వెళ్లుచుండగా, సింహము అతని ఎదుర్కొని అతని చంపింది. అతని మరణాన్ని గూర్చి ముసలి ప్రవక్త వినినప్పుడు,

అతడు వెళ్లి శవాన్ని తెచ్చి పట్టణమందు అతని సమాధిలో దాన్ని పాతిపెట్టగా జనులు – "కటకటా, నా సహోదరుడా అని యేడ్చిరి" యూదా దేశమునుండి వచ్చిన ఆ ప్రవక్త సమాధి మీద ఏదైనా వ్రాయగోరితే, "కటకటా, నా సహోదరుడా! నీవు అలా ఎందుకు చేశావు?" అని వ్రాయవచ్చు. అతడు తన సొంత ఉజ్జీవం మధ్యలో పడిపోయాడు. అతడు తన సొంత ప్రసంగాన్నే వినని ప్రసంగీకుడయ్యాడు. అతడు సత్యవంతుడైన మనుష్యుడు, అబద్ధంచేత మోసపరచబడ్డాడు.

తప్పును నమ్మడంలో ఉన్న విపత్తును మన మనస్సుల్లోనికి తెచ్చి మనలను కుదట బెట్టడానికి ఈ విషాదకరమైన సంఘటన మనకు సహాయపడాలి. అసత్యం పక్షపాతం లేనిది; అది రాజులను, ప్రవక్తలను ఏకరీతిగా శిక్షావిధికి లోనుచేస్తుంది. రోడ్డు ప్రక్కన ప్రవక్త చచ్చి పడియుండడం దేవుడు సత్య స్వరూపియైన దేవుడని బోధిస్తుంది. అబద్ధాలు, అసత్యాలు దేవునికి విరోధమైనవి. పరలోకంనుండి సత్యం మాత్రమే యివ్వబడుతుంది, సత్యం మాత్రమే పరలోకంచే ఘనపరచబడుతుంది. అబద్ధం ఎందుకు విపత్కరమైనదో ఈ సంభవపు పూర్వగాధనుండి మనం తేటగా చూడవచ్చు.

## అబద్ధం మోసకరమైనది

మొదటిగా, అబద్ధం విపత్కరమైనది ఎందుకంటె అది తప్పు దారి పట్టిస్తుంది, మోసగిస్తుంది. ఈ విషయంలో, అది దేవునికి విరుద్ధమైనది, ఎందుకంటె దేవుడు ఎన్నడును మోసయుక్తమైనవాడు కాడు. ఆయన మాట ఎల్లప్పుడును మంచిది. ఆయనకు సంబంధించి ఏదియును అసత్యమైయుండదు. నీతి మార్గములలో ఆయన మనలను నడిపిస్తాడు (కీర్తనలు 23:3).

దోషము సరియైన దానిలోనికి మనలను నడిపించదు. తన యింట అన్నపానాలు పుచ్చుకొనడం సరియైనదని ముసలి ప్రవక్త ఆ యౌవన ప్రవక్తను ఒప్పింపగోరాడు, అది దేవుని చిత్తానికి బద్ధవిరుద్ధమైనా అతడు అలా చేయగోరాడు. యౌవన ప్రవక్త అతని నమ్మి మరణమగునంతగా మోసగించబడ్డాడు.

కొన్నిసార్లు అబద్ధం ఎంత నమ్మదగినట్టుగా కన్పిస్తుందో చూడు. ముసలి ప్రవక్త తన అబద్ధాన్ని ఎంత ఆకర్షణీయంగా చేశాడంటే, తాను కూడ ఒక ప్రవక్త అయ్యున్నాడని, తనకు ఒక దేవదూత ప్రత్యక్షమై యౌవన ప్రవక్తకు యిచ్చిన ఆజ్ఞ స్థానంలో ఒక క్రొత్త ఆజ్ఞ యిచ్చాడని చెప్పాడు. అతని మూలం నమ్మదగినదని, ఆ సందేశాన్ని తెచ్చిన అతడు నమ్మదగినవాడని వాదించాడు. ఆ విన్నపానికి యూదానుండి వచ్చిన దైవజనుడు ఎందుకు లోబడ్డాడో తెలియదు. "అతడు కూడ ఒక ప్రవక్తయే, ఒక దేవదూత తనకు ప్రత్యక్షమైనట్టు చెప్పుతున్నాడు. నాకు ఏ దూత ప్రత్యక్షం కాలేదు. అతడు చెప్పింది రైటైయుండాలి. గనుక అతనితో కూడ యింటికి వెళ్లతాను" అని అతడు తనకు తానే చెప్పుకొనియుండాలి. దేవుడు తనకు యిచ్చిన స్పష్టమైన ఆజ్ఞను అలక్ష్యం చేసి ముసలి ప్రవక్త అల్లిన అబద్ధానికి చోటిచ్చాడు.

"నీకు ప్రభువు ప్రత్యక్షమైనదానికంటె మరి యిటీవల ప్రభువు తనకు ప్రత్యక్షమైనట్టు చెప్పుకునేవాని విషయమై జాగ్రత్తగా ఉండు" అని ఒక వ్యక్తి అన్నాడు! ఇంతకు సత్యమేమంటే, దేవుడు తన గ్రంథమైన బైబిలును మనకందరికి యిచ్చాడు. బైబిలుకంటె

యింకా యిటీవల తాజా వర్తమానం పొందినట్టు ఎవడైనా అంటే, వారిని పిచ్చి కుక్కలను కనిపెట్టినట్టు కనిపెట్టి ఉండాలి. లేఖనములయందు తేటగా కన్పించని ఆజ్ఞకు లోబడమని అతడు విన్నవించితే, లేఖనాలను వెంటాడు, వానిని కాదు! పౌలు మాటలను జ్ఞాపకముంచుకో.

> మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరు అంగీకరించిన సువార్త గాక మరియొకటి యెవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడవును గాక (గలతీయులకు 1:8, 9).

## అబద్ధము నాశనకరమైనది

అబద్ధము విపత్కరమైనదనడానికి మరియొక హేతువు, అబద్ధము ఎప్పుడును నాశనకరమైనది. ముసలి ప్రవక్త యౌవన ప్రవక్తను తన యింటికి ఆహ్వానిస్తుండగా, అతడు ఆ దైవజనుని అంధకారంలోనికి, దిగజారిన స్థితికి, మరణానికి ఆహ్వానిస్తున్నాడు. ఎవరి ఆత్మనైనా నీవు హత్య చేయగోరితే, అబద్ధాన్ని నమ్మి అందులో జీవించడానికి నడిపించితే చాలు. దేవునికి అవిధేయుడగునట్లు నడిపించే ఎవడైనా శత్రువేగాని మిత్రుడు కాడు – అతడు ఎంత అందంగా కన్పించినా లేక అతడు ఎంతటి మనోహరమైన వ్యక్తియైనా లేక స్వరమైనా అంతే.

ఏ ఉపదేశాన్ని గూర్చియైన అడగవలసిన ఒక మంచి ప్రశ్న ఏదంటే: "అది ఎక్కడికి నడిపిస్తుంది?" దోషము యొక్క అంతం మరణం. అబద్ధం ఏమి చేస్తుందో నీవు తెలిసికొనగోరుచున్నావా? ఆ యౌవనుడు రోడ్డు ప్రక్కన పడియుండడాన్ని చూచి, "అబద్ధాన్ని నమ్మడంవలన యిది కలిగిందని" నీకు నీవు చెప్పుకో.

ప్రతి అబద్ధమును నాశనకరమైనది. హానిలేని అబద్ధమనేది ఏదీలేదు. అబద్ధికుడు తాను చెప్పిన అబద్ధాన్నిబట్టి బంధింపబడతాడు. ముసలి ప్రవక్త అగౌరవమనే గోతిలో పడిపోయాడు. తన మనస్సులోని అబద్ధాన్ని తన పెదవుల గుండా ఉచ్చరించినప్పుడు, దేవుని అంగీకారానికి వెలుపల తన్నుతాను బంధించుకున్నాడు. తన దుష్కార్యాన్నిబట్టి దేవుని వాక్యమందు అతని జీవితం శాశ్వతంగా గురుతుపెట్టబడింది. అబద్ధాన్ని నమ్మే ఏ ఒక్కడైనా అబద్ధంచే బాధింపబడతాడు. సత్యానికి అనుగుణ్యంగా జీవితం జీవింప నుద్దేశింపబడింది. దోషముచే నడిపింపబడే ఎవని జీవితమైనా అంధకారంలోను, అపార్థాలలోను, దుష్ట లేక చెడ్డ ప్రతిఫలాలలోను పనిచేస్తుంది. ఏ విధమైన నిరీక్షణ ఉండదు. ఎవడు ఉచ్చరిస్తాడో వానికి అబద్ధం హాని చేస్తుంది. అది అటు పలికేవానిని యిటు అంగీకరించేవానిని బాధిస్తుంది.

## అబద్ధం అపవాది సంబంధమైనది

అబద్ధం విపత్కరమైనది అనడానికి మరొక హేతువు అబద్ధాలు ఎల్లవేళలా అపవాదినుండి కలిగేవే. అబద్ధాన్ని నీవు వినే ఏ సమయంలోనైనా, అపవాది

హాజరైయున్నాడని నీకు తెలుసు. అపవాది అబద్ధికుడును, అబద్ధమునకు జనకుడునై యున్నట్టు ప్రభువైన యేసు అన్నారు (యోహాను 8:44). అందును బట్టి అపవాది ఈ కథలో ఎక్కడో ఉన్నట్టు మనం సంపూర్ణ నమ్మకంతో చెప్పగలం. ముసలి ప్రవక్త అబద్ధమాడినట్టు లేఖనాలు ప్రకటించినప్పుడు, ఆ ముసలి ప్రవక్త అపవాది యొక్క ప్రభావం క్రింద ఉన్నట్టు అవి మనకు తెలుపుతాయి. అబద్ధమాడేవాడెవడైనా అపవాది ప్రభావం క్రింద ఉన్నవాడే. అబద్ధికుడు అపవాది బిడ్డయై ఉన్నాడు.

యౌవనుడైన ప్రవక్తతో అబద్ధం చెప్పాలనే తీర్మానం ముసలి ప్రవక్త ఎప్పుడు చేసికొన్నాడో మనకు తెలియదు; అతడు ఎందుకు అబద్ధమాడ కోరుకున్నాడో మనకు తెలియదు, అయితే అతడు అబద్ధమాడినట్టు మనకు తెలుసు; దాని పర్యవసానం కూడ మనకు తెలుసు. కారణమేమైయున్నా, ఆ తీర్మానం ఎక్కడ ఎప్పుడు చేయబడినా, అబద్ధము అపవాది కార్యమైయుంది; అంతేగాక, లోకంలో అపవాది యొక్క ప్రభావం ఒక అంగుళం ముందుకు జరిగినదైయుంటుంది.

సత్యము మనలను స్వతంత్రులనుగా చేస్తున్నట్టు యేసు తెలిపారు (యోహాను 8:32). సత్యము మనలను స్వతంత్రులుగా చేసే సమస్త మార్గాలను గూర్చి ఆలోచించు: అది పాప బంధకాలనుండి మనలను స్వతంత్రులుగా చేస్తుంది (రోమా 6:17, 18, 21, 22), అజ్ఞానపు అంధకారంనుండియు (యోహాను 17:17; రోమా 1:25; 1 థెస్సలొనీకయులకు 5:3, 4), మరణమునుండియు (రోమా 8:2; హెబ్రీయులకు 2:14), అవినీతి లేక అక్రమమునుండియు (ఎఫెసీయులకు 4:23–25), తీర్పు యొక్క భయమునుండియు (యోహాను 3:18, 19, 21), దేవుని అయిష్టతనుండియు (2 థెస్సలొనీకయులకు 1:10, 11; 2:9, 10) మనలను స్వతంత్రులనుగా చేస్తుంది.

యూదానుండి వచ్చిన ప్రవక్త (జీవితం)నుండి వచ్చిన పాఠాలను మనం ఎన్నడూ మరచిపోకూడదు. అది జీవితం యొక్క ప్రాథమిక యిష్టాలతో డీల్ చేస్తుంది. సమస్తము చెప్పి చేయబడినప్పుడు, జీవితము ఒక ప్రాథమిక నిర్ణయానికి వచ్చి చేరుకుంటుంది: నేను దేవుని వెంబడిస్తానా లేక అపవాదిని అనుసరిస్తానా? నా నిర్ణయం దేవుని వెంబడించడమే అయ్యుంటే, అదే సమయంలో సత్యాన్ని వెంటాడడానికి నన్ను నేనే సమర్పించుకున్నాను; ఎందుకంటె దేవుడు వెలుగైయున్నాడు, ఆయనయందు చీకటి ఎంత మాత్రమును లేదు (1 యోహాను 1:5). నా నిర్ణయం అపవాదిని వెంబడించడమే అయ్యుంటే, సత్యంతో నిమిత్తం లేదు – కాని దాని ఫలితాలు చేదైనవి (విషాదకరమైనవి), మరణకరమైనవి, శాశ్వతమైనవైయున్నాయి (మత్తయి 25:41–46).

## ముగింపు

యరోబామును, మరియు అబద్ధాన్ని నమ్మి శోధింపబడి సత్యంనుండి మళ్లినవారందరి కొరకై యూదానుండి వచ్చిన ప్రవక్త యొక్క కథ యిక్కడ ఉంచబడింది. సత్యముపై తనకున్న పట్టును విడిచిపెట్టినందున త్వరగా కఠినమైన పర్యవసానం ఆ ప్రవక్త మీదికి వచ్చింది. అతడు దేవుని ప్రతినిధి, దేవుని సత్యం రాజీ చేయబడకూడదు. అతడు దాన్ని ప్రకటించాలి, దాని ప్రకారం జీవించాలి. ఈ సత్యాన్ని మనకు బోధించడానికి గాను దేవుడు కఠిన చర్యను తీసికొని ఆ ప్రవక్త జీవితాన్ని దేవుడు అంతమొందించాడు.

# నేర్చుకోవలసిన పాఠం:
# అబద్ధం చంపుతుంది; సత్యం జీవాన్ని తెస్తుంది.

## సూచన

[1]యూదానుండి వచ్చిన ప్రవక్తకు ముసలి ప్రవక్త ఈ ప్రతిపాదన ఎందుకు చేశాడో పలు అవకాశాలు సూచించబడ్డాయి. మొదటిగా, యౌవనుడైన ప్రవక్త ప్రదర్శించిన ధైర్యానికిని నమ్మకత్వానికిని ముసలి ప్రవక్త ముగ్ధుడై అతనితో సహవాసాన్ని ఎంతగా కోరుకున్నాడంటే, అత్యధికమైన తన ఆసక్తియందు, అది దేవుని చిత్తానికి వ్యతిరేకమైయున్నా, ముసలి ప్రవక్త అతనిని తన యింటికి రమ్మని కోరాడు. ఇంతకు, ఆ ముసలి ప్రవక్త సత్యాన్ని ఎలా గౌరవించాలో అలా గౌరవించలేదు. అలా కాకుంటే యరోబాము చేసేవాటిని చూస్తూ అతడు ఊరకుండేవాడు కాదు. అందువలన, దేవుడు తనతో ఎలా మాట్లాడాలనే కథను అతడు అల్లిక చేసియుండేవాడు కాదు. యౌవన ప్రవక్తతో ఉండడానికి అతడు బహు చివరికి వెళ్లాడు.

మరొక అవకాశమేమంటే, ముసలి ప్రవక్త యూదానుండి వచ్చిన ప్రవక్తను తన స్థాయికి బహిరంగంగా తేజూచినట్టున్నాడు. యరోబాముతో భ్రష్టత్వానికి వెళ్లినవారందరిని బలిపీఠంనొద్ద చేసిన ప్రకటన ఖండించింది, ముసలి ప్రవక్త దానికి వ్యతిరేకంగా ప్రకటించక పోయినందుకు, అందులో అతడు కూడ చేర్చబడ్డాడు. అందువలన, అబద్ధాన్ని నమ్మునట్లు ముసలి ప్రవక్త యౌవన ప్రవక్తను చేయగలిగినట్టయితే, యరోబామును, బేతేలును గద్దించిన ప్రభావం ఆ మేరకు తగ్గిపోతుంది. యరోబాము పాపాలను ముసలి ప్రవక్త ఖండించి యుండవలసి ఉండేది. అలా చేసిన యౌవన ప్రవక్తచే ఒప్పింపబడియుండేవాడే. యౌవన ప్రవక్త లోబడిపోవడంవలన, వక్రంగా చిత్రింపబడిన విధానంలో, ముసలి ప్రవక్త మనస్సాక్షికి ఉపశమనం తీర్చబడింది.

మూడవది, యౌవన ప్రవక్త నిజమైనవాడో కాదో ముసలి ప్రవక్త పరిశీలిస్తున్నాడని కొందరు తలంచారు. యౌవన ప్రవక్త యెరూషలేమునుండి వచ్చాడు. అతడు కేవలం కలతపెట్టడానికి అరుదెంచిన దక్షిణ దేశపు వర్తమానికుడా లేక పాపాన్ని గద్దించడానికి గాను దేవునిచే పంపబడిన ప్రవక్తయా? అశుభ ఆహ్వానానికి యౌవన ప్రవక్త లోబడినవాడైనట్టయితే, అతడు "నిజంగా" దేవుని ప్రవక్త కాదని రుజువౌతుంది.

నాల్గవది, ముసలి ప్రవక్త రాజు పక్షంగా పనిచేసియుండవచ్చు. రాజును కాపాడడానికి తన్నుతానే నియమించుకున్నవాడైయుండవచ్చు. ఆ దైవజనుని యరోబాము తన యింట చేర్చుకోలేకపోయాడు. గనుక రాజు ఏమి చేయలేకపోయాడో దానిని ముసలి ప్రవక్త సాధించ ప్రయత్నించాడు. ముసలి ప్రవక్త అతని తన యింటికి తీసికొని రాగలిగితే, తన ప్రవచనపు ప్రభావాన్ని తగ్గించగలిగియుండవచ్చు సరిగదా, ఉత్తర రాజ్యంలో తనకు తాను గుర్తింపు తెచ్చుకోవచ్చు. అతడు విజయం సాధించే అవకాశాన్ని పొందవచ్చు.

ముసలి ప్రవక్త ఏ ఉద్దేశంతో ఈ కార్యం జరిగించాడో అనేక సలహాలు చెప్పబడినా, అవి కేవలం ఊహలు మాత్రమే. అతడు "అబద్ధమాడాడన్నది" నిజం. అసత్యంతో మనం ఏకీభవించాం. మనం చూడాలని పరిశుద్ధాత్మ కోరిన ప్రధాన ఆలోచన అది.